భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

28, అక్టోబర్ 2025, మంగళవారం | భారత్ సమాచార్

# కొనుగోలు పూర్తయ్యేవరకు పర్యవేక్షణ చేయాలి: కలెక్టర్



**భారత్ సమాచార్.నెట్, మెదక్**: ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు పక్కాగా కార్యచరణ రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం మెదక్ మండలం రాయనపల్లిలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్నదాతలు శ్రమించి పండించిన ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించేందుకు జిల్లాలో 498 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అధికారులంతా కేంద్రాలను పర్యవేక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, రవాణా సదుపాయాలు వంటి మౌలిక వసతులు కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన నగదును వీలైనంత త్వరగా రైతుల ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు.

## మరిన్ని కథనాలు

పారదర్శక పాలనే లక్ష్యంగా పనిచేయాలి: కలెక్టర్

© 2025 Bharath Samachar